రామయ్య రాక.. కోట్లాది జనులకు వెలుగు రేఖ


అయోధ్య రామ మందిరం చిత్రాన్ని గీస్తున్న సాత్విక్



పల్ల వెంకన్న నర్సరీలో మొక్కలతో ఏర్పాటు చేసిన శ్రీరాముని చిత్రం


దీపోత్సవాన్ని రామయ్య రాకకు వెలుగురేఖగా బాపిరాజు చిత్రీకరించిన చిత్రం (అంతర చిత్రం)


పుప్పాల బాపిరాజు

సీటీఆర్ఐ: అయోధ్యలో 2017లో ప్రారంభమైన లక్షదీపోత్సవం ఎందరి హృదయాల్లోనో ఆధ్యాత్మిక భావనను వెలిగించింది. ఇక సోమవారం అయోధ్యలో బాలరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ఠతో భారతావనికి ఆధ్యాత్మిక వెలుగులు మరింత వన్నె తేనున్నాయని రాజమహేంద్రవరం నగరానికి చెందిన ప్రముఖ చిత్రకారుడు, డ్రాయింగ్ ఉపాధ్యాయులు డాక్టర్ పుప్పాల బాపిరాజు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా దీపోత్సవాన్ని రామయ్య రాకకు వెలుగురేఖగా చిత్రించారు.

విద్యార్థి చిత్ర నైపుణ్యం

కడియం: వేమగిరి గ్రామానికి చెందిన విద్యార్థి వాసంశెట్టి సాత్విక్ శ్రీరామ మందిరం ఆకృతిని చిత్రీకరించాడు. వివిధ రంగులతో సుందరంగా తీర్చిదిద్దిన ఈ చిత్రాన్ని స్థానిక రామాలయంలో ఉంచేందుకు ఆలయ నిర్వాహకులకు ఇవ్వనున్నారు.

మొక్కలతో శ్రీరాముని చిత్రం

కడియం: స్థానిక పల్ల వెంకన్న నర్సరీలో విల్లు ఎక్కుపెట్టిన శ్రీరాముని చిత్రంతో మొక్కల కూర్పు ఏర్పాటు చేశారు. నర్సరీ రైతు పల్ల వెంకటేష్ తెలిపారు. పితృవాక్య పరిపాలకుడిగా శ్రీరాముడు సర్వ మానవాళికి ఆరాధ్యుడన్నారు.

కాతేరులో శ్రీరామయాత్ర


కాతేరులో యాత్ర నిర్వహిస్తున్న చిన్నారులు, పెద్దలు

రాజమహేంద్రవరం రూరల్: కాతేరు శివారు సీతారామ ఘనశ్రౌత గవాగ్రహారంలో దశాబ్దాల క్రితం ప్రతిష్ఠితమైన కల్యాణ కార్తికేయ సంతాన సుబ్రహ్మణ్యేశ్వర సహిత అభీష్ట గణపతి పంచాయతన దేవాలయం నుంచి పల్లకిలో శ్రీ రామయాత్ర ప్రారంభించారు. పిల్లలు, పెద్దలందరూ కాషాయ వస్త్రాలు ధరించి రామనామ సంకీర్తనలతో యాత్రలో పాల్గొన్నారు. సోమవారం జరగబోయే అయోధ్య శ్రీరామ పట్టాభిషేకానికి సంఘీభావంగా యాత్ర నిర్వహించారు. సోమవారంలో అయోధ్యలో రామ ప్రతిష్ఠ జరిగే ముహూర్తానికి సంధ్యాకాలంలో ప్రధాని మోదీ పిలుపు మేరకు గోమయపు ప్రమిదలలో సహస్ర దీపోత్సవం నిర్వహిస్తున్నట్టు అభీష్ట గణపతి ఆలయ ట్రస్ట్ సభ్యులు కొంపెల్ల శ్రీనివాస శర్మ తెలిపారు.

క్లుప్తంగా

రేపు ఆటోల బంద్

రాజమహేంద్రవరం సిటీ : తెలంగాణ, మహారాష్ట్రలలో మాదిరి ఆంధ్రప్రదేశ్‌లో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం హామీ ప్రకటించనున్న నేపథ్యంలో దానిని వ్యతిరేకిస్తూ ఆటో వర్కర్స్ యూనియన్ జేఏసీ ఆధ్వర్యంలో మంగళవారం ఆటోల బంద్ నిర్వహిస్తున్నట్టు జేఏసీ నాయకులు వాసంశెట్టి గంగాధరరావు, బొలిశెట్టి సత్యనారాయణ ప్రసాద్(బాక్సు ప్రసాద్) ఆదివారం ప్రకటించారు. ఈ సందర్భంగా మంగళవారం ఉదయం 9 గంటలకు కోటిపల్లి బస్టాండ్ నుంచి కోట గుమ్మం సెంటర్ వరకూ మెయిన్‌రోడ్డు మీదుగా శాంతి ర్యాలీ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ బంద్‌లో అన్ని ఆటో సంఘాల సభ్యులు, సంఘాల్లో లేని సభ్యులు కూడా పాల్గొంటారని తెలిపారు. ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకూ నగరంలో ఆటోలు తిరగవని ప్రజలు సహకరించాలని వారు కోరారు.

మద్యం విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు

రాజమహేంద్రవరం రూరల్: కొంతమూరులో మద్యం విక్రయిస్తున్న షేక్‌ఈసఫ్‌షాను ఆదివారం అరెస్టు చేసినట్టు ఎస్ఈబీ నార్త్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ పీవీ రమణ ఆదివారం తెలిపారు. అతని నుంచి 180ఎంఎల్ పది మద్యం బాటిల్స్‌ను స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

అనుమానాస్పదంగా గుర్తు తెలియని వ్యక్తి మృతి

ఆల్కాట్‌తోట (రాజమహేంద్రవరం రూరల్): రాజమహేంద్రవరం సుబ్బారావునగర్ క్వారీ గోతుల్లోని నీళ్లలో అనుమానాస్పదస్థితిలో గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందాడని త్రీటౌన్ పోలీస్‌స్టేషన్ ఎస్సై ఆర్.శివాజీ తెలిపారు. మృతుని వయస్సు 35 నుంచి 45 ఏళ్ల మధ్య ఉంటుందన్నారు. అతని శరీరంపై నలుపు రంగు మీద తెల్లని చుక్కల షార్ట్ మాత్రమే ఉందని, ఎత్తు 5.8 ఉంటాడని, నలుపురంగులో ఉన్నాడన్నారు. వీఆర్‌వో ఫిర్యాదు మేరకు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నామన్నారు. మృతదేహాన్ని రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రి మార్చురికి తరలించామన్నారు. మృతుని ఆచూకీ తెలిసిన వారు ఇన్‌స్పెక్టర్ 94407 96532, ఎస్సై 83176 37260 నంబర్లకు తెలపాలని ఎస్సై శివాజీ తెలిపారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి


మృతుడు

ఆల్కాట్‌తోట (రాజమహేంద్రవరం రూరల్): రాజమహేంద్రవరం రైల్వేస్టేషన్ కౌంటర్ వద్ద ఆదివారం సాయంత్రం 5.30 గంటల సమయంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడని టు టౌన్ పోలీస్‌స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ రాజశేఖర్ తెలిపారు. అతని వయస్సు సుమారు 27 నుంచి 32 ఏళ్లు ఉంటాయన్నారు. వీఆర్‌వో ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. మృతదేహాన్ని రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రి మార్చురీకి తరలించామన్నారు. మృతుడి ఆచూకీ తెలిసిన వారు టుటౌన్ పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ 9440796576 నంబరుకు తెలియజేయాలని హెడ్‌కానిస్టేబుల్ రాజశేఖర్ తెలిపారు.

అరాచక పాలన సాగుతోంది

రాజమహేంద్రవరం రూరల్: రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందని టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు, రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. ఆదివారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో గోరంట్ల మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అరాచక అక్రమాలను ప్రశ్నిస్తే ప్రతిపక్ష నేతలపై తప్పుడు కేసులు బనాయించి వారిని ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి చరమగీతం పాడాలని గోరంట్ల అన్నారు. రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి జల్లి కృపారావు, తూర్పు గోదావరి జిల్లా టీఎన్‌టీయూసీ అధ్యక్షుడు యరమ్రోతు ధర్మరాజు, ఎస్సీ సెల్ సీనియర్ నాయకులు తలారి మూర్తి పాల్గొన్నారు.

కులమతాలకు అతీతంగా సేవలు

వాసవీ క్లబ్స్ ఇంటర్నేషనల్ సెక్రటరీ నాగభూషణ


కార్యక్రమంలో పాల్గొన్న వాసవీక్లబ్ ఇంటర్నేషనల్ సభ్యులు

రాజమహేంద్రవరం సిటీ: దేశంలో కులమతాలకు అతీతంగా సేవలు అందించడమే తమ సంస్థ లక్ష్యమని వాసవీ క్లబ్స్ ఇంటర్నేషనల్ సెక్రటరీ హెచ్ ఎస్.నాగభూషణ అన్నారు. ఆర్య వైశ్యులు ఇందులో సభ్యులుగా ఉన్నప్పటికీ వాసవీ మాత ఆశీస్సులతో అందరికీ సేవలు అందిస్తున్నామన్నారు. ఆదివారం బొమ్మన రామచంద్రరావు చాంబర్ ఆఫ్ కామర్స్ ట్రస్ట్ కల్యాణ మండపంలో వాసవీ క్లబ్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ కేబినెట్ ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన నాగభూషణ మాట్లాడుతూ బీ పాజిటివ్, బీ క్రియేటివ్ నినాదంతో ముందుకు వెళుతున్న తమ సంస్థ భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. ప్రపంచంలోనే అతి పెద్ద సామాజిక సేవా సంస్థగా ఉన్నామన్నారు. డిస్ట్రిక్ట్ వీ 215ఏ డిస్ట్రిక్ట్ కేబినెట్ మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు. 60ఏళ్లు దాటిన జంటలకు పాదపూజ చేయడం అభినందనీయమన్నారు. డిస్ట్రిక్ట్ గవర్నర్ కాళ్లకూరి కేవీపీఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఎందరో మహానుభావులు అందరికీ వందనాలు పేరిట డిస్ట్రిక్ట్ పరిధిలోని 60 క్లబ్‌ల నుంచి 60 ఏళ్లు దాటిన ఒక్కో జంటను ఎంపిక చేసి, మొత్తం 60 జంటలకు పాదపూజ మహోత్సవం తలపెట్టడం శుభ పరిణామమన్నారు. కేబినెట్ సెక్రటరీ జి.సురేష్, ట్రెజరర్ కేశవరావు నాగ ప్రశాంత్, వైస్ గవర్నర్ రాఘవ కుమారి, ఈవెంట్ చైర్మన్ నిడమానూరు శ్రీనివాస ఫణి రాజేష్, కో చైర్మన్ గ్రంధి సుజాత, రీజియన్ చైర్మన్లు చెక్కా సురేష్ కుమార్, సిహెచ్. వి ఎన్ పి చంద్రగుప్తా, రాజా నాగరత్న కుమార్, చుండూరు సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యకర భోజనం అందిస్తున్నాం

గౌతమీ జీవకారుణ్య సంఘం చైర్మన్ బర్రె కొండబాబు


సమావేశంలో మాట్లాడుతున్న కొండబాబు

సీటీఆర్ఐ: జీవకారుణ్య సంఘంలోని వృద్ధులు, రోగులు, విద్యార్థులకు బలవర్ధకమైన, ఆరోగ్యకరమైన భోజనం, అల్పాహారం అందించడానికి చర్యలు తీసుకున్నామని శ్రీగౌతమీ జీవకారుణ్య సంఘం చైర్మన్ బర్రె కొండబాబు అన్నారు. ఆదివారం ఆయన సంఘం డెరెక్టర్లు, అధికారులు, వైద్యులతో కలిసి వృద్ధులను పరామర్శించారు. సదుపాయాలు ఎలా ఉన్నాయి. భోజనం, టిఫిన్ బాగుంటుందా, వేళకు అన్నీ అందుతున్నాయా అని ఆరా తీశారు. అక్కడ అంతా బాగుందని వారు చెప్పడంతో ఆయన ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం వంటశాలను సందర్శించి, నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. అనంతరం కొండబాబు మాట్లాడుతూ తమ పాలకమండలి బాధ్యతలు చేపట్టిన తర్వాత జీవకారుణ్య సంఘంలోని వృద్ధులకు, రోగులు, అనాథ విద్యార్థుల ఆరోగ్యం దృష్ట్యా భోజనం, అల్పాహారంలో పూర్తిగా మార్పులు తీసుకువచ్చామని, నాణ్యమైన సన్న బియ్యంతో ఆహారం అందిస్తున్నామని తెలిపారు. మంచి బియ్యంతో భోజన ఏర్పాట్లు చేయాలని దాతలకూ సూచిస్తున్నట్లు చెప్పారు. టిఫిన్ కూడా రకరకాలుగా పెడుతున్నామని అన్నారు. దాత జీవకారుణ్యానంద స్వామీజీ ఆశయాల మేరకు సంస్థ ఆదాయం పెంచడానికి తమ పాలకమండలి, సహాయ కమిషనర్, కార్యనిర్వహణాధికారి వి.వి.పల్లంరాజు సహకారంతో కృషి చేస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు నాగులపల్లి బి.వి.లక్ష్మణరావు, పిల్లి నాగేంద్రప్రసాద్, డాక్టర్ ఎస్. అశోక్, దత్తాత్రేయ, విజయకుమార్, రామ్మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

డ్వామా పీడీగా ముఖలింగం


ముఖలింగంను పుష్పగుచ్ఛం, శాలువాతో సత్కరిస్తున్న ఉద్యోగులు

రాజమహేంద్రవరం రూరల్: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం(డ్వామా) జిల్లా ఇన్‌చార్జి ప్రాజెక్టు డైరెక్టర్‌గా జిల్లా ముఖ్యప్రణాళికాధికారి (సీపీవో) ఎ.ముఖలింగంను ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు ఆయన ఆదివారం డ్వామా పీడీగా బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకూ డ్వామా పీడీగా పని చేసిన జగదాంబ పలు అవినీతి ఆరోపణల నేపథ్యంలో పూర్వపు విధులు నిర్వహించిన ఎన్ఆర్ఈజీఎస్ కత్తిపూడి ఏపీడీగా వెళ్లారు. పీడీగా బాధ్యతలు స్వీకరించిన ముఖలింగంకు పరిపాలనాధికారి సూర్యనారాయణ, ఫైనాన్స్ మేనేజర్ కిషోర్, రాజమహేంద్రవరం, కొవ్వూరు క్లస్టర్ల ఏపీడీలు బి.రాంప్రసాద్, పీఎస్ అప్పలరాజు, డ్వామా సిబ్బంది పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు.

ఆర్ఎంపీలకు అండగా ఉంటా

- ఎంపీ మార్గాని భరత్‌రామ్
- వైఎస్సార్ సీపీలో చేరిన ఆర్ఎంపీ సంఘ సభ్యులు


వైఎస్సార్ సీపీలో చేరిన ఆర్ఎంపీలతో ఎంపీ మార్గాని భరత్‌రామ్

రాజమహేంద్రవరం రూరల్: నగరంలో ప్రజల ఆరోగ్య విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకునే బేసిక్ మెడికల్ ప్రొవైడర్ వెల్ఫేర్ అసోసియేషన్ సమస్యల పరిష్కారానికి తప్పనిసరిగా కృషి చేస్తానని వైఎస్సార్ సీపీ పార్లమెంటరీ చీఫ్ విప్, రాజమండ్రి ఎంపీ మార్గాని భరత్‌రామ్ హామీ ఇచ్చారు. ఆదివారం నగరంలోని వీఎల్ పురం మార్గాని ఎస్టేట్స్ ప్రాంగణంలోని ఎంపీ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్ఎంపీ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు వీవీ కృష్ణారావు నేతృత్వంలో ఆ సంఘ సభ్యులు ఎంపీ భరత్‌ను కలిసి తమ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వైఎస్సార్ సీపీలో చేరారు. ఎంపీ భరత్ వీరందరికీ పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. తమ సంఘ కార్యాలయానికి స్థలాన్ని కేటాయించాలని రాష్ట్ర ఆర్ఎంపీ సంఘ వ్యవస్థాపక అధ్యక్షుడు కృష్ణారావు కోరారు. ఈ మేరకు ఒక వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ఆర్ఎంపీల సంఘ కార్యాలయ నిర్మాణానికి అవసరమైన స్థలం కేటాయించమని కోరారని తప్పనిసరిగా కేటాయిస్తానని హామీ ఇచ్చారు. బొమ్మూరు టిడ్కో గృహ సముదాయాల వద్ద కొంత స్థలాన్ని గుర్తించి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్ళి శాంక్షన్ చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘ రాష్ట్ర కార్యదర్శి సిరికి శ్రీనివాసరావు, ఎస్.మురళీధర్, ఎం.శ్రీనివాస్, హెచ్.హరిబాబు, ఆర్ఎస్ శ్యామ్ చంద్ర, కె.రణధీర్, కేవీపీ సత్యనారాయణ, డి.రాజు, వి.బాలకృష్ణ, ఉదయ్ కుమార్, ల్యాబ్ రాజు, కే లత, సీహెచ్వీ సుబ్బలక్ష్మి, సీ బోసుబాబు, కేఎన్వీఎస్టీ గుప్తా, కే మోహన్, గారా ప్రసాద్, కె.కిరణ్, రమేష్, డి.అజయ్ కుమార్, పార్వతి, నిర్మల, సతీ మణి, శివకుమార్, వైఎస్సార్ మూర్తి, బి.రమేష్, ఎం.శ్రీనివాస్, అప్పాజీ తదితర సంఘ సభ్యులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలు విధుల్లో చేరండి

వైఎస్సార్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు ముద్దాల అను


ముద్దాల అను

రాజమహేంద్రవరం రూరల్: అంగనవాడీ కార్యకర్తలు, హెల్పర్లు ఆందోళన విరమించి విధుల్లో చేరేందుకు ఆలోచన చేయాలని వైఎస్సార్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ ముద్దాల తిరుపతిరావు(అను) ఓ ప్రకటనలో కోరారు. అంగనవాడీ కార్యకర్తలు, హెల్పర్లకు సీఎం జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి రాగానే జీతాలు పెంచారన్నారు. గతంలో చంద్రబాబు గతంలో ఆందోళనలు చేస్తున్న కార్మికులను గుర్రాలతో తొక్కించిన రోజులు ఇంకా మర్చిపోలేదన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అంగనవాడీ కార్యకర్తలు, హెల్పర్లకు న్యాయం చేస్తారన్నారు. ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టడం సరికాదని, ప్రభుత్వ పెద్దలను కించపరిచేలా ప్రవర్తించడం సబబుకాదన్నారు. రాజకీయాలు చొప్పించి లబ్ధిదారులకు నష్టం కలిగించడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. కార్మికులకు అండగా నిలిచి, అందుబాటులో ఉండే ఏకైక ప్రభుత్వం జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం అని ముద్దాల అను అన్నారు.

కొనసాగుతున్న సమ్మె

ప్రకాశం నగర్: అంగాన్‌వాడీల నిరవధిక సమ్మె కొనసాగుతోంది. ఆదివారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ఐద్వా సీనియర్ నాయకురాలు టి.సావిత్రి, ఏపీ అంగాన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు ఎస్ఎస్ మూర్తిలు సామూహిక దీక్షలను ప్రారంభించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు లోవ తదితరులు పాల్గొన్నారు.

నేడు లక్ష్మీనరసింహస్వామికి ప్రత్యేక పూజలు

మధురపూడి: కోరుకొండలో కొలువుదీరిన శ్రీలక్ష్మీ నరసింహస్వామికి సోమవారం రాష్ట్ర మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణతో కలిసి ఎమ్మెల్యే జక్కంపూడి రాజా ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. ఉదయం 7 గంటలకు స్వామి వారిని దర్శించుకున్న అనంతరం పూజలు నిర్వహిస్తారు.

కళాకారులకు వరం..

రాజమహేంద్రవరానికి హారం

- నగరంలో ఓపెన్ ఎయిర్ థియేటర్
- రూ. 6కోట్లతో నిర్మాణం
- డాక్టర్ బ్రహ్మాజ్యోసుల సుబ్రహ్మణ్యం మైదానానికి కొత్త హంగులు


పూల మొక్కలతో ప్రహరీ


డాక్టర్ గరికిపాటి రాజారావు స్మారక వేదిన డిజిటల్ చిత్రం


డాక్టర్ గరికిపాటి రాజారావు స్మారక వేదిక

రాజమహేంద్రవరం సిటీ: చారిత్రక రాజమహేంద్రవరంలో స్వాతంత్ర సమరయోధులు డాక్టర్ బ్రహ్మజ్యోసుల సుబ్రహ్మణ్యం మైదానం కొత్త హంగులతో రూపుదిద్దుకున్న ఓపెన్ ఎయిర్ థియేటర్ నగరానికి మరో మణిహారంగా మారింది. రాష్ట్రంలో ఎక్కడాలేని విధంగా రాజమహేంద్రవరం నగరవాసులకు రూ.6 కోట్ల వ్యయంతో ఆధునీకరించిన డాక్టర్ బ్రహ్మజ్యోసుల సుబ్రహ్మణ్యం మైదానం రెండున్నర ఎకరాలలో డాక్టర్ గరికిపాటి రాజారావు స్మారక వేదిక తయారైంది. నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో ప్రభుత్వ నిధులతో నిర్మించిన ఈ ఓపెన్ ఎయిర్ థియేటర్‌ను సంక్రాంతి నాడు రాష్ట్ర మంత్రి చెల్లుబోయిన వేణు గోపాలకృష్ణ, ఎంపీ మార్గాని భరత్‌రామ్ ప్రారంభించారు.

కొత్త అందాలతో...

ఈ థియేటర్‌లో నగర ప్రజలు ప్రతి రోజూ తిలకించేందుకు ప్రజలు మెచ్చిన తెలుగు సినిమాలు ప్రదర్శన ఏర్పాటు చేశారు. అసాంఘిక కార్యాకలాపాలను ఆలవాలంగా ఉన్న ఈ ప్రాంతం ఈ థియేటర్ రాకతో కొత్త అందాలను సంతరించుకుంది. మైదానం మొత్తం ట్యాండ్ స్కేపింగ్ చేశారు. 200 మంది సందర్శకులు కూర్చునేలా రాక్ స్టెప్స్ ఏర్పాటు చేశారు. థియేటర్ ప్రహరీని అద్భుతంగా పూలమొక్కలు వేసి అందంగా తయారు చేశారు. శ్రీ వేంకటేశ్వర ఆనం కళా కేంద్రం ఎలివేషన్లో మార్పులు తీసుకుని వచ్చి ముఖ ద్వారాన్ని పూర్తిగా మార్చి వేశారు. కళాకేంద్రంలో ఎంట్రీ గేట్ ఎద్ద ఎత్తున ఏర్పాటు చేశారు. మైదానం మొత్తం రంగురంగుల విద్యుద్దీపాలతో ఏర్పాటు చేశారు. సందర్శకులకు తినుబండారాలు అందించేలా ఐదు షాపులను నిర్మాణం చేపట్టారు. వీటిని వేలం వేయాల్సి ఉంది. ధర నిర్ణయించి త్వరలోనే వేలం నిర్వహించనున్నట్టు నగర పాలక సంస్థ అధికారులు తెలిపారు. శ్రీవేంకటేశ్వర ఆనం కళాకేంద్రం ముఖ ద్వారం ఎదుగురు ఫౌంటెన్ ఏర్పాటు చేయనున్నారు. దీంతో పాటు పచ్చదనం అందించే మొక్కలను నాటారు.


శ్రీ వేంకటేశ్వర ఆనంకళాకేంద్రం ముఖ ద్వారం

నగర ప్రజల ఆనందం

రాష్ట్రంలో ఎక్కడాలేని విధంగా ఓపెన్ ఎయిర్ థియేటర్ ప్రారంభం కావడంపై నగర ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. డాక్టర్ గరికపాటి రాజారావు స్మారక వేదినను వినియోగించుకునే వారికి ఉచితంగా అందించే ఏర్పాటు చేసినట్లు నగర పాలక సంస్థ అధికారులు తెలిపారు. స్మారక వేదికను ఉపయోగించుకోవాల్సిన వారు నగర పాలక సంస్థ రెవెన్యూ విభాగంలో స్పందించాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు.

సాంస్కృతిక కార్యక్రమాలకు ఉచితం



డాక్టర్ గరికపాటి రాజారావు స్మారక వేదిక ఉచితంగా అందించే ఏర్పాటు చేశాం. కళాకారులు, సాంస్కృతిక కార్యాక్రమాలు, సభలు, సమావేశాలను సమయానుకూలంగా ఉచితంగా అందజేస్తాం, ముందుగా అనుమతి కోసం దరఖాస్తు చేయాలి. సంస్కృతి సంప్రదాయాలను పోషించేలా కళావేదిక నిర్వహణ ఉంటుంది. నగర ప్రజలకు ఆహ్లాదాన్ని పంచి ఇచ్చేందుకు ప్రతి రోజు రాత్రి సమయాల్లో ప్రజలు మెచ్చిన తెలుగు సినిమాలు ప్రదర్శన ఏర్పాటు చేస్తున్నాం.

– దినేష్‌కుమార్, కమిషనర్, నగర పాలక సంస్థ

సినిమాలు



శ్యామల	సైంధవ్
సూర్యమినీ	సైంధవ్,నాసామిరంగా
సూర్యప్యాలెస్	గుంటూరుకారం
స్వామి	గుంటూరుకారం
శివజ్యోతి	నాసామిరంగా
అనుశ్రీ	హనుమాన్
రాజా	హనుమాన్
అశోక	సలార్
ఊర్వశి	నాసామిరంగా
రంభ	నాసామిరంగా
మేనక	హనుమాన్
అప్సర	గుంటూరుకారం
కుమారి	గుంటూరుకారం
నామవరం	
వీఎస్ మహల్	హనుమాన్, నాసామిరంగా,సైంధవ్
ధవళేశ్వరం	
మురళీకృష్ణ	నాసామిరంగా, గుంటూరుకారం
కడియం	
వెంకటసూర్య	హనుమాన్,నాసామిరంగా